

తెలంగాణ పద్మావతి కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

హయత్‌నగర్, మార్చి 20: కాలనీలో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్‌లోని తెలంగాణ పద్మావతి కాలనీలో స్థానికులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వీధుల్లో విద్యుత్ దీపాల కొరత కారణంగా రాత్రిళ్లు ఇబ్బందులు కలుగుతున్నాయని, సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా ఏర్పాటుకు చర్యలు చేపడుతామని హామీనిచ్చారు. ఆయన వెంట తెలంగాణ పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



బాలాజీనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శివ ఆంజనేయస్వామి సహిత రామాలయం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, మార్చి 20: నాగోల్ డివిజన్ పరిధి బాలాజీనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శివ ఆంజనేయస్వామి సహిత రామాలయం భూమి పూజ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

### ఆటోనగర్ డైలీ పార్సల్ సర్వీసు అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మన్సూరాబాద్, మార్చి 20: వనస్థలిపురం ఆటోనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోనగర్ డైలీ పార్సల్ సర్వీస్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్ట్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాంచందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, ఆటోనగర్ డైలీ పార్సిల్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు జయప్రకాశ్, ఉపాధ్యక్షుడు శివకుమార్, ప్రధానకార్యదర్శి పి.పిచ్చయ్య, సంయుక్త కార్యదర్శి సీహెచ్.సద్గుణరావు, కోశాధికారి ఎస్.సునీల్‌రెడ్డి, కార్యవర్గసభ్యులు డి.అరవింద్, ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



నాగోల్‌లోని బసవేశ్వరకాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయాల పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

## ఆలయాల అభివృద్ధికి సహకారం: ఉప్పల

మన్సూరాబాద్, మార్చి 20: నాగోల్, మమతానగర్, బసవేశ్వరకాలనీలో శ్రీశైల మల్లికార్జున సమాజోత్తాన ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శ్రీ ఆదిజగద్గురు పండితారాధ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, శ్రీ మహాత్మ బసవేశ్వర అక్క మహాదేవి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఉజ్జయిని జగద్గురు, శ్రీశైలం జగద్గురు శ్రీమద్ కాశి జగద్గురు స్వాముల పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు.

## తెలంగాణ పార్కును అందుబాటులోకి తెస్తాం



కొత్తపేట డివిజన్ తెలంగాణ పార్కులో నూతన బెంచీలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్ కుమార్, నాయకులు

ఎల్బీనగర్ , మార్చి 20: కొత్తపేటలోని తెలంగాణ పార్కును అన్ని హంగులతో తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. బుధవారం ఉదయం కొత్తపేటలోని తెలంగాణ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన నూతన బెంచీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆహ్లాదంగా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, మంచి రాజేశ్, సుందర్‌నారాయణ, అశ్విన్ సింగ్, కొత్త తిరుమల్, రాకేశ్ యాదవ్, మహేందర్ యాదవ్, వెంకట్‌రెడ్డి, రైక శ్రీనివాస్ పాల్గొన్నారు.





బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి బాలాజీ హోమ్స్ కాలనీలో వివిధ హోదాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా పదవీ విరమణ పొందిన వారిని బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఘనంగా సన్మానించారు. రమా శంకర్, శ్రీరామ శర్మ, చంద్రయ్య, ప్రకాశ్, కిశోర్, చెన్నయ్య, పవన్, నందకిశోర్, గిరిప్రసాద్, శ్రీకాంత్, అరుణ్ గౌడ్, వెంకటేశ్ రాజు, రేవంత్, కృష్ణ, రమణ ఉన్నారు. – బడంగ్‌పేట, మార్చి 20



తెలంగాణ నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నవీన్‌బండారి, జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. – సైదాబాద్, మార్చి 20



తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఓబీసీ మోర్చా గీతా సెల్ రాష్ట్ర కన్వీనర్ పంజాల శ్రావణ్ కుమార్‌గౌడ్, గీత సెల్ రాష్ట్ర కో–కన్వీనర్ రాగల కిరణ్‌కుమార్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బీబీఆర్.వేణు. – ఆర్కేపురం, మార్చి 20



రాష్ట్ర రోడ్ల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్‌చైర్మన్ కె.గాంధీ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చందునాయక్, నాయకులు రాజు, సీతారాం, శంకర్‌నాయక్, బద్రీనాయక్. – మన్సూరాబాద్, మార్చి 20

### మీర్‌పేట పాస్టర్ అసోసియేషన్ కార్యవర్గం



బడంగ్‌పేట, మార్చి 20: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాస్టర్ బాబు, ఉపాధ్యక్షులుగా వర ప్రసాద్, ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా ఇసాక్, కార్యదర్శిగా జైపాల్, కోశాధికారిగా జాన్, కార్యవర్గ సభ్యులుగా కిశోర్ బాబు, గురువయ్య, సలహాదారులు సాతులూరి, జోష్ తదితరులను ఎన్నుకున్నారు.



కొత్తపేట డివిజన్ గాయత్రిపురం కాలనీలో భారత్ రైస్ సెంటర్‌ను ప్రారంభించి రైస్‌ను అందజేస్తున్న కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ తదితరులు

## కొత్తపేటలో భారత్ రైస్ సెంటర్ ప్రారంభం

ఎల్బీనగర్, మార్చి 20: కొత్తపేట డివిజన్‌లోని గాయత్రిపురంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారత్ రైస్ సెంటర్‌ను కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందించాలన్న ఉద్దేశంతో భారత్ రైస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. కేవలం 29 రూపాలయకే కిలో బియ్యాన్ని అందిస్తున్నారని అన్నారు. కొత్తపేట డివిజన్‌లోని ప్రజలంతా భారత్ రైస్ సెంటర్‌లో చౌక ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, మంచి రాజేశ్, సుందర్‌నారాయణ, అశ్విన్‌సింగ్, కొత్త తిరుమల్, రాకేశ్ యాదవ్, మహేందర్ యాదవ్, వెంకట్‌రెడ్డి, రైక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన



పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు

హయత్‌నగర్, మార్చి 20: హస్తినాపురం డివిజన్ పరిధిలోని భూపేష్‌గుప్తనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్చి 9 నుంచి 23 వరకు 15 రోజులపాటు పోషణ పక్షం కార్యక్రమాలు కొనసాగుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నారాయణమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ వార్డు కమిటీ సభ్యులు మహ్మద్ సయ్యద్ పాషా, ఏరియా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు పాల్గొని గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలలో రక్తహీనత లేకుండా ఉండటానికి పోషకాహారం తీసుకోవడంపై వివరించారు. పాలు, పండ్లు, ఆకుకూరలు, చిరు ధాన్యాలు పిల్లల పెరుగుదలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనంతలక్ష్మి, ఎస్.రేణుక, వరలక్ష్మి, జె.రేణుక, భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు ధనమ్మ, రవళి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



ఫిరోజ్‌ఖాన్ (ఫైల్)

సైదాబాద్, మార్చి 20 : వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బి.శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హఫీజ్‌బాబా నగర్ ఫిస్టా బేకరి సమీపంలో నివాసముండే మహ్మద్ ఫిరోజ్‌ఖాన్ (36) డ్రైవర్, భార్య ఫాతిమా బేగం, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. రెండు రోజుల క్రితం ఫిరోజ్‌ఖాన్ మద్యం సేవించడంతో గొడవపడిన అతడి భార్య శంషాబాద్‌లో ఉండే తన సోదరి ఇంటికి వెళ్లింది. అయితే మంగళవారం సాయంత్రం ఫిరోజ్‌ఖాన్ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. భార్య ఫాతిమాబేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



తిమ్మాపూరు గ్రామంలో రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలు తొలగించకుండా రోడ్డేసిన దృశ్యం

# స్తంభం ఇలా.. రోడ్డు ఎలా..?

కందుకూరు, మార్చి 20: తిమ్మాపూరు గ్రామం మీదుగా వేస్తున్న బీటీ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని గ్రామస్తులు కోరినా.. కాంట్రాక్టర్ పట్టిచుకోలేదని మాజీ వార్డు సభ్యులు శ్రీలత యాదగిరి, నల్ల నర్సింహ, మంద రవి, గానుగపేట అశోక్ తదితరులు ఆరోపించారు. గ్రామం మీదుగా ఫార్మాసిటీ వరకు వేస్తున్న రోడ్డు.. తమ గ్రామం నుంచే వెళ్తుందని, ఆ రోడ్డు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత స్తంభాలను తొలగించి, డ్రైనేజీని నిర్మించిన అనంతరం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని వారు తెలిపారు. విద్యుత్ స్తంభాలను తొలగించి, డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన తర్వాతే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. లేనిచో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని వివరించారు. ఈ విషయంలో అధికారులు చొరవతీసుకొని గ్రామస్తులకు సహకరించాలని కోరారు.

## భూగర్భ డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తాం

ఎల్బీనగర్, మార్చి 20: గడ్డిఅన్నారం డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తామని కార్పొరేటర్ బద్దం ప్రేం మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం గడ్డిఅన్నారం డివిజన్‌లోని నేతాజీనగర్‌లో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామన్నారు. కాలనీల్లో మురుగునీరు పారకుండా చూడటంతో పాటు మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, ఏనుగు శ్రీధర్‌రెడ్డి, గిరీశ్ గౌడ్, రఘునందన్ జోసి, టింకూ తదితరులు పాల్గొన్నారు.



నేతాజీనగర్‌లో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేంమహేశ్వర్‌రెడ్డి

## రోడ్లపై నీటిని వదిలితే చర్యలు



బాలాజీనగర్ కాలనీలో రోడ్లపైకి వదిలిన నీటిని పరిశీలిస్తున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, మార్చి 20: ఇంటి పరిసరాలు, వాహనాల పరిశుభ్రత పేరుతో రోడ్లపైకి ఇష్టానుసారంగా నీటిని వదిలితే చర్యలు తప్పవని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి హెచ్చరించారు. బాలాజీనగర్ కాలనీలో బుధవారం మార్నింగ్ వాక్ నిర్వహించిన ఆయన అక్కడి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలు రోడ్లపైకి వదులుతున్న నీటి వలన రోడ్లు చిత్తడిగా తయారై వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో పాటు రోడ్లపై వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తుండటం వలన ఉదయం వేళ కాలనీల్లోకి స్కూల్ బస్సులు రాలేని పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజలు సాంఘిక బాధ్యత తీసుకుని మంచినీటి వృథాని అరికట్టడంతో పాటు రోడ్లపై పార్కింగ్ చేయకుండా స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వెంకటేశ్, మోహన్‌రెడ్డి, శ్రీశైలం, శంకర్‌రెడ్డి, మహేంద్రనాథ్, జనార్దన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గం రాజేశ్‌కు శివాజీ మహరాజ్ పురస్కార్



మార్గం రాజేశ్‌కు సేవా పురస్కార్‌ను అందజేస్తున్న రశ్మి ఠాకూర్

ఆర్కేపురం, మార్చి 20: ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌కు శివాజీ మహరాజ్ జాతీయ సేవా పురస్కార్ అందజేశారు. రవీంద్రభారతిలో మక్ష గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో మిస్ ఆసియా ఇంటర్నేషనల్, మిస్ ది ప్లానెట్ రశ్మి ఠాకూర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మక్ష గ్లోబల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేశ్ చెరిపల్లి మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి సేవా పురస్కార్‌ను అందజేయడం జరిగిందన్నారు.

## వ్యక్తి మృతి.. రైల్వే మాజీ ఉద్యోగికి ఐదేండ్ల జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, మార్చి 20 (నమస్తే తెలంగాణ): రైల్వే ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని.. వ్యక్తి మృతికి కారణమైన రైల్వే మాజీ ఉద్యోగి ఎరసాని సత్తయ్య(58)కు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.6వేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి వరూధిని తీర్పునిచ్చారు. అదనపు పీపీ ఫణికుమార్ కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన తల్లోజు మహేశ్(26) నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేసేవాడు. అయితే అక్కడే గ్యాంగ్‌మెన్‌గా పనిచేసే నిందితుడు సత్తయ్య పరిచయమై.. డబ్బులిస్తే రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి రూ.3,50,000 వసూలు చేశాడు. అనంతరం నిందితుడు సత్తయ్య పలు కారణాలను చూపుతూ ఏడాదికి పైగా వాయిదాలు వేస్తుండటంతో 2017 సెప్టెంబర్, 5న బాధితుడు మహేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి నిందితుని ఇంటికి వెళ్లి నిలదీయడంతో సత్తయ్య వారిని బెదిరించాడు. దీంతో మనస్తాపం చెందిన మహేశ్ ఉరేసుకొని మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సరూర్‌నగర్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడుకి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.


**PUBLIC NOTICE**

General Public hereby informed that my client **AKULA ESWARI,** Wife of **AKULA PRADEEP**, aged about 57 years, Occupation: Housewife, Residing at H.No.1-3-1/7/3/304, Kavadiguda, Pruthvi Darpan Apartments, Kavadiguda, Musheerabad, Hyderabad, 500080, Telangana State, is owner and peaceful possessor of Piece and Parcel of the open Land Bearing Plot No.**168,** Admeasuring an area of **300** Square Yards or its Equivalent to 250.8 Square Meters, in Forming Part of Survey Nos.131 (part) and **132,** Situated at **Almasguda Village, Balapur Revenue Mandal, Ranga Reddy District, Under Badangpet Municipal Corporation and bounded by North : Plot No.169, South :Plot No.163, East : 25'-0" Wide Road, West : Plot No.177** (aforesaid property shall be referred as schedule property) by Virtue of Registered Settlement Deed, Vide Document No.**1971 of 2002,** Book-I, Dated: 23/03/2002, Registered in the office of the Sub-Registrar, Champapet, Ranga Reddy District.

It is represented by my client, that the following original link document i.e., Registered Sale Deed, Vide Document No.**13438 of 1984,** Book-I, dated: 14/12/1984, Registered in the office of the Sub-Registrar, Hyderabad East, Ranga Reddy District, for the purpose of registration while moving in around xerox shop in kavadiguda the above said document (13438 of 1984) was lost and it is not traceable in spite of best efforts and it is lost beyond recovery.

In case any Person(s) or claimant has come into possession of the said original document, the same be restored to us within 15 days from the date of publication of this notice, failing it will be presumed that the above said property is free from encumbrances and any claim in respect thereof against my client will proceed further and complete the transaction. No further objections will be entertained and it shall be Null and Void and ineffective and shall be deemed to have been waived.

**KOTLA SUDHAKAR**
**Advocate & Legal Advisor**
**H.No.7-3-23, Mallikarjuna Nagar, Sagar Ring Road, Hydeabad-500079,**
**Mobile No.0-9390626508**
**Dated: 21/03/2024**